18 వ వసంతంలోకి ...

www.suryaa.com

ఆదివారం 06 ఏప్రిల్ 2025 పేజీలు 04

ఆదిలాబాద్

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

☆ మంచిర్యాల ☆ నిర్మల్ ☆ కొమురం భీం ఆసిఫాబాద్




### బహుజన వర్గాల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్ రామ్

# జీవితం అందరికీ ఆదర్శనీయం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్ 05,సూర్య మేజర్ న్యూస్ :**

బహుజన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల



భవన సమావేశ మందిరంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలకు మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈ. డి. దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి కుల సంఘాల నాయకులతో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, దళితుల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేసిన మహనీయుడు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని అన్నారు.

( మిగితా...2లో )

### పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయం

# "సన్న బియ్యం పంపిణీ"





### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 5, సూర్య మేజర్ న్యూస్ :**


పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ పునరావాస కాలనీలో రేషన్ కార్డు లబ్ధిదారుడు తాక్సండే శంకర్ ఇంట్లో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, లబ్ధిదారులతో కలిసి ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్నబియ్యంతో తయారు చేసిన భోజనం చేశారు.

మిగితా..2లో

### సమానత్వం, సామాజిక న్యాయం కోసం

# అహర్నిశలు శ్రమించిన డా. బాబు జగ్జీవన్ రామ్

### - జిల్లా కలెక్టర్ అభిలాష అబినవ్





**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :**

సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలలో అధికారులు, నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జిల్లా స్థాయిలో అధికారికంగా నిర్వహిస్తూ, మహనీయుడి సేవలను స్మరించుకోవడం మనందరికీ గర్వకారణం అని తెలిపారు. స్వాతంత్ర్య భారతదేశానికి ఒక దీపస్తంభంలా నిలిచారని, సామాజిక సమానత్వానికి, దళితుల హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం చారిత్రాత్మకమైనదని తెలిపారు. భారత ఉప ప్రధాన మంత్రి గా, కార్మిక, వ్యవసాయ, రక్షణ శాఖ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. అత్యంత కఠిన పరిస్థితుల్లో, నిరంకుశ భేదాభిప్రాయాలను ఎదుర్కొంటూ, విద్య, విజ్ఞానం, విలువలతో ఆయన ఎదిగిన విధానం నేటి యువతకు ఒక ప్రేరణగా నిలుస్తుందన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. నేటి యువత జగ్జీవన్ రామ్ జీవితం నుండి ప్రేరణ పొందాలాని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్, అంబాజీ, శంకర్, సిబ్బంది, దళిత సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### థాబాలలో మత్తు పదార్థాలు

# విక్రయిస్తే కఠిన చర్యలు

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 5, సూర్య మెజార్ న్యూస్ :**

జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారిపై,అంతర్రాష్ట్ర రహదారిపై ఉన్న థాబాల నిర్వాహకులు, ఓనర్లతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గల దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, థాబాలలో మద్యం సేవించడం మద్యం అమ్మకం,గంజాయి మాదకద్రవ్యాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారిపై కేసులు నమోదు చేస్తూ, థాబాలను తాత్కాలికంగా సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

( మిగితా...2లో )

# కృషి పట్టుదలతో యువత లక్ష్యసాధన చేరుకోవాలి


**తలమడుగు ఏప్రిల్ 5 సూర్య మెజర్ న్యూస్:**

కృషి పట్టుదలతో యువత లక్ష్యసాధన చేరుకోవాలనీ తలమడుగు పులాజి బాబా ధ్యాన కమిటీ అధ్యక్షులు కాటిపెల్లి సురేష్ రెడ్డి కోరారు. శనివారం తలమడుగు గ్రామానికి చెందిన కె దినేష్ రెడ్డి ఇంటి వద్ద చదువుకొని బ్యాంకులో ఉద్యోగం సాధించడంతో ఆయనను శ్రీ పులాజి బాబా ధ్యాన కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇదే స్ఫూర్తితో యువత ఉద్యోగ ఉపాధ్యాయులు పొంది మంచి గుర్తింపు పొందాలని కోరారు. ఇందులో ఉపాధ్యక్షులు అశోక్ కే నరేందర్ రెడ్డి .ప్రధాన కార్యదర్శి కాటిపల్లి సునీత రెడ్డి కాటిపల్లి రాధమ్మ.కె. అనిత రెడ్డి రవిత రెడ్డి బడగరి తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆహారభద్రత కార్డు ఉంటే ఆదాయ ధ్రువీకరణ అవసరం లేదు

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ఏప్రిల్ 4,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకంకు రేషన్ కార్డు వున్నవారు ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం లేదని కలెక్టర్ రాజర్షి షా తెలిపినారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకంను నూతనంగా ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం క్రింద అన్ని కార్పొరేషన్‌లకు సంబంధంచిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ,ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా తో కలసి రాజీవ్ యువ వికాసం పథకం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దరఖాస్తు గడువును ఈ నెల 14 వ తేదీ వరకు పొడగించడం జరిగిందనీ వివరించారు. మున్సిపాలిటీ, ఎంపిడిఓ కార్యాలయంలో ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలనీ ఆన్నారు. మండల, ,మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఎస్ సి కార్పొరేషన్ మనోహర్, సీఈఓ, డీపీవో,బ్యాంక్ అధికారులు, సంభందిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.



## డా. బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో

# ముందుకు సాగుదాం

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

స్వాతంత్ర సమరయోధుడు, దళిత జన బాంధవుడు, సమత వాది, సంఘసంస్కర్త,



బహుజన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులతో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, దళితుల వికాసం కోసం నిర్విరామంగా కృషి చేసిన మహనీయుడు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శాలు అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా, భారత ఉప ప్రధానిగా వివిధ పదవులలో దేశ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. హరిత విప్లవం తీసుకురావడంలో ముందు వరుసలో ఉన్నారని, ఆనాడు బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి ఫలితంగా నేడు మూఢనమ్మకాల వంటి అంశాలపై ప్రజలకు అవగాహన ఉందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో ఆదర్శాలను ఆచరణలో చూపి పూర్తిగా నిలిచిన మహనీయులచరిత్ర భావితరాలకు అందించాలని,వారు చూపిన సన్మార్గాలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.మహనీయుల ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులుమల అభివృద్ధి అధికారి సజీవన్, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా విద్యుత్ శాఖ అధికారి శేషరావు, ఎం ఆర్ పి ఎస్ జాతీయ నాయకులు రేగుంట కేశవరావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్అహ్మద్, డిసిసిఅధ్యక్షులు విశ్వప్రసాదరావు,మాజీ ఎం పి పి అరిగెల మల్లికార్జున్,కుల సంఘాల నాయకులు బ్రహ్మయ్య, రూప్ నార్ రమేష్, నగోషా శంకర్, మారుతి,జయరాజ్,గంగుబాయి తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయం “సన్న బియ్యం పంపిణీ”

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి పేదవాడికి ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.తద్వారా రేషన్ కార్డుదారులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా సన్న బియ్యం అందుతాయని అన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ లో ఆదేశించిన ప్రకారంగా జిల్లాలో మొత్తం 314 చౌక ధరల దుకాణాల ద్వారా 3 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రత్యేక అధికారులు జిల్లాలోని చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలిపారు. జిల్లాలో 100 శాతం చౌక ధరల దుకాణాల ద్వారా అర్హత గల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు.


రేషన్ కార్డు లబ్ధిదారుడు తాక్సండే శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం, జిల్లా కలెక్టర్ తన ఇంట్లో భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇంతకు ముందు కిరాణా దుకాణాలలో సన్న బియ్యం కొనుగోలు చేసేవారని, ఇప్పుడు ఖరీదు చేసే అవసరం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రోహిత్ కుమార్, సంబంధిత అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బహుజన వర్గాల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

దేశానికి స్వాతంత్రం రాకముందే భారత మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేశారని, స్వాతంత్రం అనంతరం కేంద్ర మంత్రిగా,



పార్లమెంట్ సభ్యుడిగా, భారత ఉప ప్రధానిగా వివిధ ఉన్నత పదవులలో దేశ అభివృద్ధి కోసం,ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. వినూత్న సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత,బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతికి విశిష్ట కృషి చేశారని తెలిపారు.ప్రజా సంక్షేమంలో ఆదర్శాలను ఆచరణలో చూపి స్ఫూర్తిగా నిలిచిన మహనీయుల చరిత్ర భావితరాలకు అందించాలని, వారి ఆశయాలను కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధితఅధికారులు,వివిధసంఘాలప్రతినిధులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 5,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో శనివారం బాబు జగ్జీవన్ రావ్ జయంతి పురస్కరించుకుని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రావు స్వాతంత్ర పోరాటంలో చేసిన సేవలపై కొనియాడురు.వారు ఆచరించిన మార్గంలో అందరూ నడవాలని కోరారు.ఈ జయంతి కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్,కోశాధికారి అనుముల సతీష్ కుమార్,ఉపాధ్యక్షులు శ్రీనివాస్,అంజయ్య మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేశ్,తదితరులు పాల్గొన్నారు.




## థాబాలలో మత్తు పదార్థాలు, విక్రయిస్తే కఠిన చర్యలు

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

మొదటి పేజీ తరువాయి...

దాబాలలో మద్యం సేవించడం వల్ల వాహన ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం పెరుగుతుందని ప్రమాదాల నివారణకు ఇలాంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దాబాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కెమెరాలలో ధాబాలలో వస్తున్న వారు



వెళ్తున్నవారు ధాబా పరిసర ప్రాంతాలు హైవే లాంటి ప్రదేశాలు పూర్తిగా నిక్షిప్తమయ్యే విధంగా చూసుకోవాలన్నారు. డాబాలలో పనిచేసే ప్రతి ఒక్క వ్యక్తి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఉండాలని వారి వేలిముద్రలను సంబంధిత పోలీస్ స్టేషన్లో నమోదు చేయాలని సూచించారు. నిజాయితీతో పనిచేసి సక్రమమార్గంలో సంపాదించుకోవాలని జిల్లా ఎస్పీ దాబా నిర్వాకులకు సూచించారు. దాబాలలో పనిచేసే వ్యక్తులపై ఎలాంటి మునుపటి కేసులు నమోదు అయి ఉంటే వారిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ జాగ్రత్తలు వహించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఎఎస్పీ కాజల్‌సింగ్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, డిసిఆర్బి డీఎస్పీ సిహెచ్ నాగేందర్, సిఐలుసాయినాథ్,ఫణిధర్,వెంకటేశ్వరరావు,భీమేష్, ఎస్ఐలుమహేందర్, శ్రీకాంత్, సిబ్బంది తదితరులు థాబా నిర్వాహకులు ఓనర్లు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ మన అందరిదీ

**సోన్, ఏప్రిల్ 5 సూర్య మేజర్ న్యూస్:**

భారత రాజ్యాంగ పరిరక్షణ మన అందరిదీ అని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి అన్నారు.



మండలంలోని సిద్దులకుంట గ్రామంలో శనివారం జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాశారని, అట్టి రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సోన్ మండల మహిళా కాంగ్రెస్ ఆధ్యక్షురాలు రేఖ,నిర్మల్ మహిళా కాంగ్రెస్ పట్టణ ఆధ్యక్షురాలు వాసవి,మాదాపూర్ మాజీ సర్పంచ్ రాజనరసింహ రెడ్డి,అంబేకర్ ప్రసాద్, రమేష్ రెడ్డి, ప్రేమ్,గడ్డం నర్సా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాడిఫైడ్ సైలెన్సర్లను అమర్చిన వాహనాలు సీజ్

### - డిఎస్పి జీవన్ రెడ్డి.

**అదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్:**

ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఎక్కువ శబ్దం వచ్చే సైలెన్సర్లను బిగించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వాహనాలకు కంపెనీ నుండి వచ్చిన



సైలెన్సర్లు కాకుండా వాటిని తొలగించి అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను అమర్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. యువత, విద్యార్థులు శబ్దం వచ్చేలా సైలెన్సర్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని,ఇకనుండి వాటిపై పూర్తి కట్టడి చేయనున్నట్లు తెలిపారు. అలాంటి వాహనాలను సీజ్ చేయడంతో పాటు పబ్లిక్ న్యూసెన్స్ కేసు, ఎంవియాక్ట్ కేసులు నమోదు చేయబడతాయని, వాహనాన్ని సీస్ చేసి కంపెనీ నుండి ఉన్నటువంటి సైలెన్సర్ ని అమర్చిన తర్వాతనే వాహనాన్ని ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణంలో మోడీఫైడ్ సైలెన్సర్లను అమర్చిన 50 వాహనాలను సీజ్ చేసి వాటి సైలెన్సర్లను స్వాధీనపరచుకోవడం జరిగిందని తెలిపారు.కంపెనీ నుండి వచ్చే సైలెన్సర్లను ఏర్పాటు చేసుకున్న తర్వాత వాహనాలకు జరిమానాలు విధించి విడిచిపెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.

## నిరుపేదకు చికిత్స కోసమై

# రూ.2 లక్షల ఎల్ ఓ సి అందజేత

**సిర్పూర్ సూర్య మేజర్ న్యూస్**

నగరంలోని ఎమ్మెల్యే క్వార్టర్స్లో శనివారం చింతలమానేపల్లి మండల కేంద్రానికి చెందిన జాడి తోగయ్యకు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసమై సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.2 లక్షల ఎల్ ఓ సి లెటర్ ను సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పిఏ వారికి అందజేయడం జరిగింది.



## బాబు జగ్జీవన్ రామ్ చరిత్ర దళితులకు స్ఫూర్తి

### - లెదర్ పార్కులో జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### - లెదర్ పార్క్ అధ్యక్షుడు కొలుగూరి విజయకుమార్

**మందమర్రి, ఏప్రిల్ 5, సూర్య మేజర్ న్యూస్.**

విద్యార్థి దశనుండే సామాజిక అంశాలపై పోరాటాలను చేసి ఉప ప్రధానిగా ఎదిగిన సామాజిక దళితోద్ధారకుడు, దార్శనికుడు, సంఘ



సంస్కర్త, మాజీ భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చరిత్ర దళితులకు స్ఫూర్తి అని లెదర్ పార్క్ అధ్యక్షుడు కొలుగూరి విజయకుమార్ అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకోని శనివారం పట్టణంలోని పాలచెట్టు ఏరియాలోని మలుపు లెదర్ పార్క్ ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని వేడుకలను ఘనంగా నిర్వహించి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొలుగూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ బిహార్లోని చంద్వాలో 1908లో జన్మించిన ఆయన విద్యార్థి దశనుండే సామాజిక అంశాలపై పోరాటాలను చేసి ఉప ప్రధానిగా ఎదిగిన బాబు జగ్జీవన్ రామ్ చరిత్ర దళితులకు స్ఫూర్తి అని అన్నారు. సుమారు 30 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా ప్రజా ప్రతినిధిగా విశిష్ట సేవలు అందించిన బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సమ సమాజ స్థాపన కోసం తపించిన బాబూజీ విగ్రహాన్ని లెదర్ పార్కులో ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత ఉద్యమ నాయకులు సంగి సంతోష్, ఉప్పులేటి నరేష్, తుంగపిండి రాజేష్ కుమార్, నోముల దుర్గప్రసాద్, సోమారపు సామెల్, సుద్దాల జనార్ధన్, దరిపెల్లి కనకయ్య, కొలుగూరి పృథ్వీరాజ్, మహిళా నాయకురాల్లు బత్తుల సరిత, బొడ్డు వినోద, దరిపెల్లి స్వరూపరాణి, దాసరి సమత, కాంపెల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షలో సత్తా చాటిన మాటేగాం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**భైంసా రూరల్,ఏప్రిల్ 05,సూర్య మేజర్ న్యూస్**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో బైంసా మండలం మాటేగాం గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కే.కృష్ణ,జి.శీనుబాయి,ఎం.ప్రతీక్,ఎ. గంగాచరణ్ సీట్లు సాధించి సత్తా చాటారు.ఈ సందర్భంగా వీరిని పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్తులు అభినందించారు.

## ట్రాక్టర్ ఢీకొని యువకుడి మృతి

**వాంకిడి ఏప్రిల్ 5 సూర్య మేజర్ న్యూస్**

ట్రాక్టర్ ఢీకొని సిర్పూర్(టి) మండలానికి చెందిన ఓ యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. ఏఎస్సై పోపెట్టి తెలిపిన వివరాల ప్రకారం సిర్పూర్(టి) మండలం మేడ్పల్లి గ్రామానికి చెందిన మడావి రాజ్ కుమార్(22) శుక్రవారం వాంకిడి మండలంలోని బండకాస గ్రామంలో తన బంధువుల ఇంట్లో పెళ్లికి వచ్చాడు. పని నిమిత్తం వాంకిడికి వచ్చిన అతను తిరికి 7.30 సమయంలో బండకాస గ్రామానికి తన ద్వీచక్రవాహానంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురి అయ్యాడు. టిఎస్19టి1639 నంబరు గల ట్రాక్టర్ సవేధరి గ్రామ సమీపంలో ఎదురుగా ఢీకొంది. తీవ్ర గాయాలపాలైన రాజ్కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసిపాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ కుమ్రో విజేయ్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఏఎస్సై తెలిపారు.

## ఆరు సంవత్సరములు లోపు చిన్నారులకు కంటి పరీక్షలు

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**



మంచిర్యాల జిల్లాలో 969 అంగన్వాడి కేంద్రాల పరిధిలోని ఆరు సంవత్సరములు లోపు చిన్నారులకు సుమారు 37,920 పిల్లలకు కంటి పరీక్షలు చేయడానికి జిల్లా కలెక్టర్, కమిషనర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం ప్రణాళిక సిద్ధం చేసినట్లు శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు తెలియజేసినారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఏప్రిల్ 7న ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు, జిల్లాలోని ఎనిమిది ఆర్‌బిఎస్ కే టీముల ద్వారా ,జిల్లాలోని ఆప్తమిక అధికారులు ద్వారా చిన్న పిల్లలు అంగన్వాడి కేంద్రాలకు వెళ్లి కంటి పరీక్షలు చేసి చర్యలు చేపట్టడం జరుగుతుంది, ముఖ్యంగా చిన్నపిల్లల్లో కనురెప్ప వాలిపోవడం ,దూరపు చూపు లేకపోవడం ,కంజక్టైల్ ఐడిసిజేస్ దెబ్బ తగలడం ,మెల్లకన్ను ఇంకా చాలా కంటికి సంబంధించిన వ్యాధులను గుర్తించి కంటి వైద్య నిపుణులతో పరీక్షలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగినది. ఈ కార్యక్రమాలను ఏడవ తారీఖు ఏప్రిల్ నెలలో ప్రారంభిస్తున్నట్లు తెలియజేసినారు.అదేవిధంగా ఆర్ బి ఎస్ కే టీములు ఏప్రిల్ నుండి జూన్ నెల వరకు అంగన్వాడి కేంద్రాల్లో పరీక్షలు చేయడము మానసిక పరిపక్వతలను తెలుసుకునడానికి స్మార్ట్ చెక్ ద్వారా 42 ప్రశ్నలు కార్యక్రమాలను కూడా చేపట్టడం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని జిల్లా సంక్షేమ అధికారి మరియు వారి కార్యకర్తల ద్వారా సమన్వయంతో చేపడుతున్నట్లు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ అనిత ,ఉప జిల్లా వైద్య అధికారి మరియు నోడల్ ఆఫీసర్ ఆర్‌బిఎస్‌కే శంకర్ ,ఆప్తాలమిక అధికారి భాస్కర్ రెడ్డి, బుక్క వెంకటేశ్వర్, జిల్లా మాస్ మీడియా అధికారి , వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యాపల్ గూడ నుంచి ఇస్రు గూడ వరకు కాంగ్రెస్ పాదయాత్ర.

**నేరడిగొండ ఏప్రిల్.4. సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు యాపాలగూడ నుండి ఇస్రు గూడ వరకు ర్యాలీ నిర్వహించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడే వసంత్



రావ్ ఆధ్వర్యంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో ర్యాలీ నిర్వహించారు. బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడే గజేందర్ ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రజలందరూ కలిసి పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తీత్రే నారాయణ సింగ్, ఎలేటి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ యువ నాయకులు బద్దం పోతారెడ్డి, అశోక్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్ గంగ లో గుర్తుతెలియని శవం ఆచూకీ లభ్యం

**కాగజ్నగర్ సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలంలోని టోంకిని గ్రామ సమీపంలోని పెన్గంగా నదిలో అందాజ 60 సంవత్సరాల వృద్ధుడి శవం ఉంది. పోలీసులు గుర్తు తెలియని శవం గా గుర్తించారు. ఎవరైనా అనుమానం ఉన్నవారు వివరాలకు సిర్పూర్ ఎస్సై ఫోన్ నెంబర్ 8712670544 సంప్రదించగలరు.

## పట్టణం లో జై బాపు.జై భీం.జై సంవిధాన్ యాత్ర

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 5,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణం లో జై బాపు.జై భీం.జై సంవిధాన్ కార్యక్రమం లో భాగంగా 6వ.వార్డులో వార్డ్ ఇంచార్జ్ అర్కాల హేమలత ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ గడప గడపకు కరపత్రలు చేరవేస్తూ పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా అర్కాల హేమలత మాట్లాడుతూ స్వాతంత్ర భారత దేశాన్ని కాపాడుకుందాం,రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదం తో అఖిల భరత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మంచిర్యాల పట్టణం లో జై బాపు.జై భీం.జై సంవిధాన్ యాత్ర 4 వ రోజు కొనసాగుతుందన్నారు.మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు 6వ.వార్డు నుండి 19వార్డ్ లో రాజ్యాంగ రక్షణ గురించి కరపత్రలు పంపిణీ చేస్తున్నాము అన్నారు.ఈ యాత్ర 6వ వార్డ్ హనుమాన్ టెంపుల్ వద్ద మొదలయి,19 వ.వార్డులో కొనసాగి ఓవర్ బ్రిడ్జి వద్ద ముగించారు.ఈ కార్యక్రమ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తూముల నరేష్,పట్టణ కోఆర్డినేటర్ గడ్డం త్రిమూర్తి,జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత,పట్టణ అధ్యక్షురాలు గజ్జెల హేమలత, మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్,మాజీ కౌన్సిలర్లు వేములపల్లి సంజీవ్,రామగిరి బాణేష్,వంగపల్లి రవీందర్,రాష్ట్ర మహిళా నాయకురాలు అర్కాల హేమలత,మాజీ పట్టణ యూత్ అధ్యక్షులు షేర్ పవన్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ జలీల్,అర్కల రాజన్న,కృష్ణమూర్తి,పుప్పాల శ్రీనివాస్ వంగల రమేష్ వణ్య,శంకరమ్మ,సత్యవతి,నాగరాజు,నేహా, పోషం,రవీందర్,భాస్కర్,చొప్పరి,పోషం,సత్యనారాయణ,మల్లయ్య,రఘు, రవి,శంకరయ్య,రవీందర్ రెడ్డి,బీసీ,ఎస్సి,మహిళా,యువజన, మైనారిటీ నాయకులు,ఎన్ఎస్‌యూఐ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క పోలీసు కు క్రమశిక్షణ తప్పనిసరి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 5, సూర్య మేజర్ న్యూస్ :**

సిబ్బంది మధ్య సత్సంబంధాలు మెరుగుపరచడానికి ప్రతి వారం లో శనివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పరేడ్ నిర్వహించబడుతుందని



ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ నిర్వహించిన పరేడ్ లో జిల్లా ఎస్పీ పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ పరేడ్ వల్ల మానసిక ఉల్లాసం, ఆరోగ్యం మెరుగుపడుతుందని, పోలీసు సిబ్బంది మధ్య ఒకరి పట్ల ఒకరికి గౌరవం, సత్సంబంధాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి పోలీసు క్రమశిక్షణ ముఖ్యమైనదని, సిబ్బంది కి ఎలాంటి సమస్యలున్న అధికారుల దృష్టికి తీసుకురావాలని దానిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరికి పోలీస్ స్టేషన్ల వారిగా వారాంతపు సెలవును అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్స్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ..సీఐ సాయినాథ్

**బేల, ఏప్రిల్ 5,సూర్య మేజర్ న్యూస్ :**

సైబర్ క్రైమ్స్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జైనథ్ సీఐ సాయినాథ్ అన్నారు. శనివారం మండలంలోని ఆవల్ పూర్ గ్రామంలో పోలీసులు మీకోసం కార్యక్రమాన్నిఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సైబర్ క్రైమ్, రోడ్డు భద్రత, మట్కా, బెట్టింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దివ్యభారతి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంతో మోడీకి క్షీరాభిషేకం

**మందమర్రి, ఏప్రిల్ 5, సూర్య మేజర్ న్యూస్.**

కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడంతో హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి మందమరి పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. శనివారం మందమర్రి బిఎంఎస్ కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి మాట్లాడుతూ వక్ఫ్ బోర్డ్ కు ఉన్న అపరిమిత అధికారాలను నియంత్రించేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వక్ఫ్ చట్టం 1995 కి సవరణలు చేస్తూ తీసుకు వచ్చిన బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టగా ఆమోదం లభించిందని ఇదో చారిత్రాత్మక మలుపు అని హర్షం వ్యక్తం చేశారు. కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ బోర్డు వ్యవస్థలో పారదర్శకత, జవాబు దారి తనం లోపించిందని, ఇన్నాళ్లు అట్టడుగునా ఉండిపోయిన వర్గాలకు తాజా బిల్లుతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర నాయకులు ఆరుముల్ల పోశం, దేవరనేని సంజీవరావు, మల్యాల రాజమల్లు, కట్ల తిరుపతి, రంగు శ్రీనివాస్, పారిపెల్లి శ్రీనివాస్, శనిగారపు శ్రీనివాస్, ఎస్ నరేష్, ఏం రమేష్, బి సదానందం తదితరులు పాల్గొన్నారు.